నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | జనవరి 20, 2025 | www.navatelangana.com

వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మర్రిగూడ



వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన రాంరెడ్డిపల్లి గ్రామ మూలమలుపు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై ఎం.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. లోయపల్లి గ్రామానికి చెందిన బూడిద రాములు(70) తన ద్విచక్ర వాహనంపై లోయపల్లి నుండి వడ్డేపల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో రాంరెడ్డిపల్లి గ్రామ మూలమలుపు వద్దకు రాగానే వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లో పడిపోవడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందారు. రాములు కుమారుడు బూడిద ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బాలుడి వైద్య సేవల కోసం ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్



నల్లగొండ పట్టణంలోని 18వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కందగట్ల కృష్ణ, గీత కుమారుడు నవదీప్ శుక్రవారం ఇంటిపై గాలిపటం ఎగురవేస్తుండగా విద్యుత్ తీగల కు చుట్టుకున్న గాలిపటాన్ని ఇనుప గడ్డితో తీసే ప్రయత్నంలో నవదీప్ విద్యుద్ఘాతానికి గురై చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు హైదరాబాదులోని గౌతమ్ న్యూరో హాస్పిటల్ కు చేరుకొని బాలుడి తల్లిదండ్రులకు రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, బొల్లెని నవీన్, మాదగోని కృష్ణ, దేప అమరేందర్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి
- రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఐద్వా, ఈ తరం యూత్ & నన్నూరి అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని 10 గ్రామాలలో ముగ్గుల పోటీలు, మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కబడ్డీ, వాలీబాల్,ఇతర క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం కోసం డీవైఎఫ్ఐ, ఐద్వా,అక్షర ఫౌండేషన్, ఈతరం యూత్ అసోసియేషన్ ముందుకు వచ్చి గ్రామాలలో మహిళలకు ముగ్గులపోటీలు, మండల వ్యాప్తంగా ఉన్న యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతి ప్రదానం చేయడం అభినందనీయమన్నారు.మహిళలలో సృజనాత్మకతను వెలికి తీసి సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవిస్తూ ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో గ్రామంలోని మహిళలంతా ఒకచోట చేరి నిర్వహించుకోవడం శుభ



పరిణామం అన్నారు. మానసిక ఒత్తిడికి గురవుతున్న యువత క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వాలకు తెలియజేసి అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడాలని యువతకు పిలుపునిచ్చారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని కోరారు. కుల మత ప్రాంత భేదాలు లేకుండా సామాజిక వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ క్రీడలు పాల్గొని మహిళలు ముందుకు రాణించాలన్నారు.ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడే విధంగా మహిళలు తయారు కావాలన్నారు.దానికి నాందిగా ప్రోత్సహించడానికి ఐద్వా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహి స్తున్నామన్నారు. ప్రతి మహిళా సమాజం మీద అవగాహన ఉండాలన్నారు. అనంతరం తిప్పర్తి మండలంలోని 10 గ్రామాలలో ముగ్గులపోటీలలో, క్రికెట్ టోర్నమెంట్ కబడ్డీ,వాలీబాల్, ఇతర క్రీడలలో విజయం సాధించిన మహిళలకు ,యువకులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి సర్వారం మాజీ సర్పంచ్ మన్నెంభిక్షం, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జంజిరాల సైదులు , సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్ ,ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు మాలి భార్గవి,జంజిరాల ఉమా, నాయకులు దోంగరి వెంకన్న, పోకల ఝాన్సీ, భీమగాని విజయలక్ష్మి, మంజుల, కోట్ల గోవర్ధన్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, గంటేకంపు ఏకలవ్య, లింగస్వామి, ,కోటేష్, నవీన్, రాజేష్, విఘ్నేష్, యువతీ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

లలిత జ్యువెలరీ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మేలిమైన బంగారం లలిత జ్యువెలర్స్‌లో లభిస్తాయని లలిత జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మిర్యాలగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన షోరూంను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారం నగలు ఆభరణాల కోసం హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం లేదని ఇప్పుడు మిర్యాలగూడలోని అన్ని రకాల డిజైన్లతో కూడిన నాణ్యమైన ఒరిజినల్ బంగారం నగలు, డైమండ్ అందుబాటులో ఉంచామన్నారు. అతి తక్కువ తరుగుతో ఆభరణాలు అందించబడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ కౌన్సిలర్ ఎండి ఇలియాజ్, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు, జానీ, దేసిడి శేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, గుడిపాటి శ్రీనివాస్, జయని ప్రకాష్ తదితరులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని పాల్తీ తండా గ్రామ పంచాయతీలోని తంగేళ్ళ తండ, పర్వేదుల పంచాయతీలోని సుద్దబావి తండా గ్రామ యువకులకు అడగ్గానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం క్రీడాకారులకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి మాజీ చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, జినకల యాదయ్య, బనావత్ శ్రీను నాయక్, శ్రీధర్, వంశీ, గిరీందర్, సింహాద్రి, జైరాం, దత్తు, రంగస్వామి, సాయి చరణ్, సాయి, చందులాల్, పాండు, అఖిల్, రాజశేఖర్, సురేష్, చంద్రు, శరత్, శివ, వెంకటేష్, విజయ్, వినోద్, రంగరాజ్, నాగులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-త్రిపురారం

1992-93లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మూడు దశాబ్దాల తరువాత కలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం అయ్యారు. 32 ఏళ్ల తరువాత మొదటిసారిగా కలుసుకున్నారు. సుమారు 58 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. అనంతరం పాఠశాలలో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి అనంతరం తమ జ్ఞాపకాలను, అనుభవాలను కుటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కలిమెల నాగయ్య నారాయణరెడ్డి, సుబ్రామాణ్యం, ఎస్కె జానిమియా, యండి జాఫర్, సాగర్రావు, సూర్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు అప్పటి విద్యార్థులు వెంకటాచారీ, శ్రీనివాసచారి, తిరుపతయ్య, బండి వెంకటేశ్వర్లు మట్టయ్య, వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీను, చాగంటి సత్యం, రాంబాబు,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, కె ప్రమీల, బి కృష్ణవేణి, వాసంతి, శ్రీదేవి గీతా, పద్మావతి, దనమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన కోలుగూరి లక్ష్మమ్మ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు, సామాజిక కార్యకర్త అయితగోని వెంకటయ్యగౌడ్ లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేతరి శంకర్, కొలుగూరి రఘుపతి, ఏర్పుల నరసింహ, ఏర్పుల వెంకటయ్య, ఏర్పుల వెంకటేశ్వర్లు, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నాంపల్లి



తాటి, ఈతచెట్లు నరికిన వారిపైకఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. ఆదివారం నాంపల్లి మండలం నేరెళ్లపల్లి గ్రామంలో కల్లు గీత కార్మికులకు చెందిన సుమారు 50 తాటి, ఈత చెట్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేయడం జరిగిందని తెలుసుకొని ఆయన ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుపారే ఈత చెట్లను నరకివేయడం వల్ల కల్లు గీత కార్మికులు నష్ట పోయారని, తాటిచెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి వాటిలో తాటి, ఈత కజ్జుర, గిరక చెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల వెంకటయ్య చిన్న వెంకటయ్యరామస్వామి, ప్రవీణ్, అఖిల్ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిగూడ మండలం బోజ్య తండాకు చెందిన మూడవత్ దీప్ల అను వ్యక్తి ఆదివారం నాలుగు లీటర్ల నాటు సారాను ద్విచక్ర వాహనంపై తీసుకు వెళుతుండగా ఆ వ్యక్తిని అరెస్టు చేసి కేసునమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశామని నాంపల్లి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఆయనతోపాటుగా సిబ్బంది నాగరాజు, అశోక్, జానీ పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

యువత చదువుతో పాటు క్రీడల్లో పట్టు సాధించి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని గూడూరులో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలిచిన జట్లకు బహుమతుల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం గెలుపోయిందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగయ్య, బొడ్డు సాయి యాదవ్, పవన్, సంతోష్, నిఖిల్, కట్టబోయిన రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పెద్దవూర



బైకుపై వెళుతున్న ఓ వ్యక్తికి లారీ ఢీ కొనడంతో తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 9:30 గంటల సమయంలో గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన నిమ్మల సతీష్ (23) ముసలమ్మ చెట్టు గ్రామం నుంచి పెద్దవూర వైపు తన దివచక్ర వాహనంపై పెద్దవూరకు వస్తుండగా మార్గమధ్యంలో పెద్దవూర మండల కేంద్రంలోని జంక్షన్ సమీపంలోని మల్లికార్జున ఫంక్షన్ పంక్షన్ హాల్ వద్ద సతీష్‌ని వెనకనుంచి ఢీ కొట్టింది. ఇట్టి ప్రమాదంలో లారీ టైర్లు సతీషు కుడి చేయి పైనుంచి వెళ్లడంతో సతీష్ యొక్క కుడి చేయి పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోయింది. స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా అతన్ని చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అమరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మునుగోడు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం రైతాంగం విశాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడారు. భారతదేశ చరిత్రలోనే కార్మికులు, కర్షకులు తమ హక్కుల కోసం 1982 జనవరి 19న జరిగిన సమ్మెలో రైతుల గిట్టుబాటు ధర కార్మికుల కనీస వేతనాలు నిత్యావసరాల ధరలు తగ్గింపు, ఉపాధి కోసం జరిగిన ఈ పోరాటంలో పదిమంది కార్మికుల అమరులయ్యారని, వారి స్ఫూర్తిని స్మరించుకోవడం కోసం దేశవ్యాప్తంగా సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మికసంఘాలు కార్మిక,కర్షక ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు .కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత రైతు ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్1 నుండి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ తీసుకురావాలని చూస్తుందని, ఈ కోడ్స్‌ను ప్రతిఘటించడం కోసం కార్మిక వర్గం సన్నదం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పులయాదయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్,సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, రైతుసంఘం నాయకులు వేముల లింగస్వామి, వృత్తిదారుల నాయకులు ఎస్.రామలింగాచారి, నాయకులు పగడాల సైదులు, ఊరుపక్క వెంకటయ్య, అండాలు, గంగులదమయంతి, మల్లమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలు జయప్రదం కోసం ఇంటింటికి ప్రచారం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి



సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలనిఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వాహస్తూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడే సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరించాలని కోరారు. పెద్దఎత్తున ప్రజలు సహకారం అందించారన్నారు. 25వ తేదీన జరిగే బహిరంగసభకు ప్రజలు కదిలి రావాలని కోరారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నాయని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు పేదలకు మేలు జరిగిందేమీ లేదన్నారు. పెట్టుబడిదారులు, కార్పోరేట్ శక్తులకు మాత్రమే లాభం చేకూరిందన్నారు.అడుగడుగునా జీఎస్టీ రూపాయి పతనం, జీడీపీలో వెనుకబాటుతనం సాధించిన విజయాలని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, మండలకార్యదర్శి నాలుపరాజు సైదులు, మండలకమిటీ సభ్యులుపోలె సత్యనారాయణ, బొల్లు రవీందర్‌కుమార్, శాఖ కార్యదర్శి పందుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ చాటాలి: డీఎస్పీ

- తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి వారి క్రీడాభివృద్ధికి దోహదపడుతున్న తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌ను వారు అభినందించారు. క్రీడలు విజయ తీరాలకు చేర్చినా, చేర్చకపోయినా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచుకోవలన్నారు. ఎలాంటి ఒడిదొడుకులనైనా ఎదుర్కునే శక్తి సామర్థ్యాలనిస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. గెలుపు కోసం పోరాడి విజయాలను అందుకోవాలని అన్నారు. పదిహేను రోజులు జరిగే క్రికెట్ సంబరాలను నల్గొండ జిల్లా క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని టోర్నమెంట్ విజయవంతం చేయాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ కో-ఆర్డినేటర్ కావలి వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ మారబోయిన రామకృష్ణ, క్లియో మేనేజర్ నేతి రాహుల్ , నిర్వాహకులు పోతుల నరేందర్, టీపి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోచ్ రాజు, జవహర్ నాయక్, ఫణి కుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రైతు మహాధర్నాను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు రైతుల పక్షాన ఈనెల 21న బీఆర్ఎస్ చేపట్టే రైతు మహాధర్నాకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తా అంటుంటే, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తామంటూ రైతులను మోసే చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు రైతుల పక్షాన పోరాడితే అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని వాటిని అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ మాజీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని బస్తీ దవాఖాన

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని బస్తీ దవాఖానా ప్రారంభానికి నోచుకోక పోవడంతో దానిలోని సామగ్రి అపహరణకు గురవుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్ జి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారము ఉపవైద్యశాలగా సేవలందించి బస్తీ దావకానగా ఆధునికరించిన భవనాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 13 లక్షల అరవై వేల రూపాయలతోటి బస్తీ దవఖానాను అభివృద్ధిలో భాగంగా మరమ్మతులు చేసి ఆధునికరించడం జరిగిందన్నారు. అయినా గాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు 13 నెలల అయినప్పటికీ బస్తీ దవఖానాను ప్రారంభించ లేదని అన్నారు. ఈ విషయంలో గత సంవత్సరం అక్టోబర్ ఏడో తారీఖున డిసెంబర్ 23వ తారీఖున కలెక్టర్ వినతిపత్రం ఇచ్చిన కూడా నేటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు అన్నారు. ఇటీవల బస్తీ దవాఖానాలో అమర్చినటువంటి ఫ్యాన్లు, తలుపులు ఇతర సామాగ్రి అపహరణకు గురవడం జరిగిందని. అయినా గాని మున్సిపాలిటీ అధికారులు కానీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గానీ బస్తీ దవాఖానా వైపు కన్నెత్తి చూడలేదు అన్నారు. ఈరోజు స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ దవఖానాను సందర్శించమన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి దొంగలపై చట్టపరమైన చర్య తీసుకొని దొంగతనానికి గురైన వస్తువులను రికవరీ చేయాలని రమేష్ జి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రమౌళి నాయక్ లక్ష్మణ్ నాయక్, శేఖర చారి, కోట్ల సైదులు, మన్సూరు వీరయ్య, బీజేపీ నాయకులు రాజు, వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోతుల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

ఇండ్లలోకి గుంపులుగా వస్తూ మనుషులపై దాడులు చేస్తున్న వానరాలు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని నాయిన వానికుంట, బెట్టల తండా, నీమానాయక్ తండా, బోనూతల,పర్వేదుల, బట్టుగూడెం, పుల్యా తండా, ఊరబావి తండా, పెద్దవూర, మల వానికుంటతాండ, కుంకుడు చెట్టుతండా మండలం లోని అన్ని గ్రామాల్లో కోతులు విపరీతమై గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెదిరిస్తూ గాయపరుస్తూ హడలెత్తిస్తున్నాయి. రైతులు జనాలు కూలీలు రోజువారీ పనుల్లోకి వెళ్లాలంటే భయం భయంగా వెళుతున్నారు. కోతులు పిల్లలపై, పెద్దల పై, వృద్ధుల పై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. వీటి గాయాలకు గురైన మండలం లోని నాయిన వానికుంట గ్రామంలో కోతుల వల్ల గాయాలైన వారు ప్రతి మూడు రోజులకు ఒకసారి టీకాలు తీసుకోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చుట్టూ తిరుగుతూ భుజాల నొప్పులతో వాపులతో బాధపడుతున్నారు. గ్రామాల్లో సాధారణ ప్రజలు కిరాణా సామాన్లు ఉప్పు, పప్పు కొనుక్కోవడానికి వెళ్లాలన్న కూడా భయపడుతూ వెళ్తున్నారు. అంతేకాకుండా పంటలను విధ్వంసం చేస్తుండడం వలన వేరుశెనగ, పెసలు, కందులు మొక్కజొన్న, జొన్న బొబ్బర్లు పంటలను రైతులు వేయడం లేదని, అందువలన రైతులు చాలా నష్టపోతున్నారని, వరి పంట మొక్కలను పొట్టలను కొరికి వేస్తున్నాయి. దొండ,బీర, సొర కూరగాయలు, బాత్తాయి, జామ తోటలను రక్షించేందుకు ప్రయత్నం చేస్తున్న రైతుల పైన కోతులు దాడులు చేస్తున్నాయి. ఇంటికి ముందు బేడేం వేసిన తీసి లోపలికి వెళుతున్నాయు. వాటిని ఏమైనా అంటే దాడి చేస్తున్నాయు. మహిళలు, గృహినులు ఇంట్లో ఉండి లోపల బేడెం వేసుకొని ఇంట్లో వుంటున్నారు.చివరికి ఇండ్లల్లో చొరబడి అన్నం కూరలు తింటున్నాయని అడ్డు బోయిన ఇంటి యజమానుల మీద దాడులు చేస్తున్నాయని, ఇంటి పై కప్పులు, రేకులు, ధ్వంసం చేస్తున్నాయి. కోతుల విధ్వంసం దాడుల నుంచి పంటలను, ప్రజలను, కాపాడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

71వ రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ జట్లు ఎంపిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్



71వ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పురుషుల, మహిళల జట్లను ఎంపిక నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.భూలోకరావు, కర్తయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి పురుషుల సీనియర్ కబడ్డీ జట్టును ఈనెల 22వ తేదీన గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. పురుషుల విభాగంలో 85 కేజీలు, మహిళల విభాగంలో 75 కేజీలలోపు ఉండాలన్నారు. ఎంపికైన జిల్లా పురుషుల కబడ్డీ జట్టును వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఆదిలాబాద్ లో నిర్వహించే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని అన్నారు.

'ఫిబ్రవరి 7న మహాప్రదర్శనను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ-పెద్దవూర

ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనకు తరలి రావాలని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ సమన్వయ కర్త జానకి రామయ్య చౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్, జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం, కవిగాయకులు పాలడుగు అంజన్న, మేదరి కిరణ్ కుమార్ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఆడెపు నాగార్జున మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం ప్రముఖ కవి గాయకులు రేవూరి ప్రతాప్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీ ఎస్ అధ్యక్షులు జిల్లా పవన్ కుమార్,జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ, తరి ఏడుకొండలు, నియోజకవర్గం కళామండలి అధ్యక్షులు అదిమల్ల యల్లయ్య, కుక్కముడి ముత్యాలు, దుబ్బరమేష్, తరి పెద్దనాగయ్య, కళామండలి నేతలు పాల్గొన్నారు.

రైతు మహాధర్నా ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మంగ ళవారం ఉదయం 10 గంటల నుండినల్లగొండ గడియారం సెంటర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరు కానున్న సందర్భంగా రైతు మహాధర్నా ఏర్పాట్లను పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ వన్‌టౌన్, టూటౌన్, సీఐలతో కలిసి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ము న్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కో ఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాద్రీ, పేర్ల అశోక్ పాల్గొన్నారు.

రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికపై సర్వే

మర్రిగూడ: రైతుభరోసా లబ్ధిదారుల ఎంపికపై తహసీల్దార్ బక్క శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కమ్మగూడ,వెంకపల్లి, తిరుగండ్లపల్లి, రాజపేట తండాలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరిగింది. ఆయన వెంట వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
సోమవారం | జనవరి 20, 2025 | www.navatelangana.com

ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని ధర్నా



నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని తనంచర్ల సిరంచ 356 జాతీయ రహదారి వెంట మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద నుండి ఫ్లైఓవర్ నిర్మాణం చేయవద్దు అంటూ మండల కేంద్రంలోని పలువురు గ్రామస్తులు ధర్నా చేసి నిరసన తెలియజేశారు. గతంలో రోడ్డు నిర్మాణం మూలంగా 300 కుటుంబాలు రోడ్డున పడ్డాయని నేడు ఫ్లై ఓవర్ నిర్మాణం చేయవద్దని నేడు నిర్వహిస్తున్న సర్వేను నిలిపివేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దావల వీరప్రసాద్ యాదవ్, భైరబోయిన పెద్దలు దావుల లింగయ్య, ఈదుల వీరపాపులు, వనం రమేష్, రాజలింగం, కడారి నరేష్, శ్రీకాంత్ పలువురు కాలనీవాసులు గ్రామస్తులు ఉన్నారు.

సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించండి

- జాయింట్ కలెక్టర్ రాంబాబు



నవతెలంగాణ-మద్దిరాల

సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించాలని సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ రాంబాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని పోలుమల్లలో రైతు భరోసా భూసర్వే, రేషన్ కార్డుల సర్వేను పరిశీలించి మాట్లాడారు. భూ సర్వేను క్షుణంగా పరిశీలించాలని, రేషన్ కార్డులు లేని కుటుంబాలను గుర్తించాలని సూచించారు. ఆయన వెంట తహాశీల్దార్ అమీన్ సింగ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- పాలకీడు మండలంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన
- జానపాడు దర్గా అభివృద్ధి పనులు, జవహర్ జాన్పహాడ్ ఎత్తిపోతల పథకం పరిశీలన
- కొత్త వైట్‌రేషన్ కార్డులతో 40 లక్షల మందికి లబ్ది
- తెల్లరేషన్ కార్డుల మంజూరుపై విపక్షాల తప్పుడు ప్రచారం

నవతెలంగాణ-పాలకీడు

హుజూర్నగర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన పాలకీడు మండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తాము అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే 200 కోట్లకు పైగా నిధులతో మారుమూల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. తమ పార్టీ స్థానిక నాయకత్వం తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించి పరిష్కరిస్తున్నానని చెప్పుకొచ్చారు. కృష్ణా నది పరివాహంలో రూ.170 కోట్లతో నిర్మాణం జరుగుతున్న జవహర్ జానపాడు లిఫ్ట్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆదివారం జాన్ పహాడ్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆయన, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పదవ నెంబర్ చివరి ఆయకట్టు గ్రామాల రైతులకు ఈ ప్రాజెక్టు వర ప్రధాయునిగా ఉంటుందని తెలిపారు. ఈ లిఫ్ట్ ద్వారా మండలంలోని 9 గ్రామాలైన జాన పహాడ్, కోమటికుంట, గుండ్ల పహాడ్, చెరువు తండా, బొత్తలపాలెం, అలంగాపురం, రాఘవపురం, గుండెబోయిన గూడెం, మేగడం పాడు తండాలకు చెందిన 5,650 ఎకరాల భూములకు నీటి సౌకర్యం వస్తుందని తెలిపారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, దీనితోపాటు బెట్టెతండా లెఫ్ట్ ను సైతం వేసవిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. తాను ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత మౌలిక వసతులు కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చానన్నారు. జవహర్ జానపాడు లెఫ్ట్ సామర్థ్యం పెంపు అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఈనెల 23 నుండి మూడు రోజులపాటు జరగనున్న ఉర్సు ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, తమ ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఇటీవల కేటాయించిన 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. తమ కోరిక మేరకు వక్ బోర్డ్ చైర్మన్ అస్మతుల్లా హుస్సేని వచ్చారని, దర్గా సమస్యలను అధికారుల సమక్షంలో పరిశీలించామని తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు బోర్డు నుండి మంత్రి చేతుల మీదుగా 30 లక్షల రూపాయలను అందజేశారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, మాది జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, మాజీ ఎంపీటీసీలు మీసాల ఉపేందర్, పిన్నెల్లి ఉపేందర్, కవిత నీమా నాయక్, విజయ వెంకట్, తీగల శేఖరెడ్డి, భాస్కర్ రెడ్డి, సప్పిడి నాగిరెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులవి అర్థంలేని విమర్శలు

బీఆర్ఎస్ చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని, 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇవ్వకుండా మీన మేసాలు లెక్క పెట్టారని, కనీసం కుటుంబంలో సభ్యులు పెరిగితే రేషన్ కార్డులో చేర్చుకునే అవకాశం పేదలకు ఇవ్వని, అసమర్థ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నడిపిందని మండిపడ్డారు. గత పది ఏళ్లలో పేదల అవసరాన్ని వాళ్ళు విస్మరించి, నేడు మమ్మల్ని విమర్శిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ వాళ్ళు తప్పుడు ప్రచారాలు విమర్శలు, మానుకోవాలని హితవు పలికారు. తాము అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే లబ్ధిదారులను గుర్తించి, 90 లక్షల రేషన్ కార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. తద్వారా రెండు కోట్ల 21 లక్షల మందికి లబ్ది చేకూరుతున్నట్లు స్పష్టం చేశారు. ఆ ప్రక్రియకు ఈనెల 26న ఆరంభం మాత్రమేనని, అర్హులైన చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, అదనంగా సభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు. లబ్దిదారులకు నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజా పాలన, కులగనన,



మీసేవ, గ్రామసభ దేని ద్వారా అర్జీ పెట్టుకున్నా లబ్దిదారున్ని గుర్తించి రేషన్ కార్డు అందజేస్తామని, ఇక్కడ ఎలాంటి అపోహలకు తావు లేదని, సంబంధిత శాఖ మంత్రి హోదాలో చెబుతున్నానని తెలిపారు.

ఐటీఐ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన

హుజూర్‌నగర్ టౌన్:

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని కనిగిరిగట్టు వద్ద గల హౌసింగ్ మోడల్ కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మంజూరు చేయనున్న తెల్లరేషన్ కార్డులతో 40 లక్షల మంది నిరుపేదలకు లబ్ది చేకూరనుందని, బీఆర్ఎస్ అసత్య ప్రచారానికి పాల్పడుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులు ఆదేశించారు. ఆదివారం స్థానికంగా హౌసింగ్ కాలనీ ప్రక్కనగల స్థలంలో. 14 కోట్లతో



నిర్మించనున్న ఐటిఐ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హౌసింగ్ కాలనీ పనులను పరిశీలించి మాట్లాడారు. అన్ని బ్లాకుల పనులు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనె ఆదర్శ కాలనీగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీని తీర్చిదిద్దుతానని, కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలోనే లబ్దిదారుల ఎంపిక చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కాలనీ 10 సంవత్సరాలుగా నా తపస్సని త్వరలో అన్ని పనులు పూర్తిచేస్తానని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని చదువుకున్న యువత కొరకు రూ.40 కోట్లతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ పనులు మొదలు పెట్టామని, ఇప్పుడు రూ.14 కోట్లతో బేసిక్ ఐటిఐ బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, దీనివలన ఎంతోమంది యువత ఉద్యోగాలు పొందగలుగుతారని మంత్రి అన్నారు. విద్యా, వైద్యం, విద్యుత్, అన్ని విషయాలలో ముందుకు పోతున్నామని హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనె ఒకటవ స్థానంలో నిలుపుతానని మంత్రి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికకు ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని లబ్దిదారుల పేర్లను జాబితాను జనవరి 21 నుంచి 24 తారీకు వరకు జరిగే గ్రామసభలలో ప్రదర్శిస్తారని జాబితాలో తమ పేర్లు లేనియెడల ఆందోళన చెందనఅవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభలలో మీ అభిప్రాయాలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూమిలేని కూలీలు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పనికి వెళ్లిన వారె అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఉంటే ప్రజలు వారిని అడిగి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 26 నుండి 4 పథకాలు అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇల్లు లేని వారు గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలు పరిగణములోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ సీతారామయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవన్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని వాటిని అమలు చేయకుండా సర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26 వ తేదీన రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని దానితో పేర్లు లేని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పెంచుతామని చెప్పిన పింఛన్ ను వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుండి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి , జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ మండల పట్టణ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో తొమ్మిది మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పథకం కింద హాస్పిటల్‌లో అవకాశం లేనివారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులను అందిస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని తెలిపారు. తొమ్మిది మందికి నాలుగు లక్షల 30 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, గట్టు శ్రీను,వల్దాస్ దేవేందర్, అరవింద్ రెడ్డి, ధరావత్ వెంకన్న, కరుణాకర్, తండు శ్రీను, భైరబోయిన శ్రీనివాస్, యాట వెంకన్న యాట ఉపేందర్, పిల్లల రమేష్ నాయుడు పాల్గొన్నారు.

'బైక్‌పై త్రిబుల్ రైడ్ ప్రమాదకరం'

నవతెలంగాణ-సూర్యాపేట

బైక్‌పై త్రిబుల్ రైడింగ్ వెళ్తే ప్రమాదకరమని పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయి రామ్ అన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల ఫ్లై ఓవర్ క్రింద వాహన దారులతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి వాహనదారుడు వాహనాలు నడిపేటపుడు అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలను డ్రైవ్ చేయ రాదన్నారు. వాహనదారుల నిర్లక్ష్యంతోనే రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ మేరకు రోడ్డుప్రమాదాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా ఆయన వివరించారు.

మెగా ఉద్యోగ మేళా

నవతెలంగాణ-సూర్యాపేట

తన తండ్రి దారోజు జానకి రాములు జ్ఞాపకార్థం ఈనెల 25న జమ్మిగడ్డలో గల న్యూ జనరేషన్ స్కూల్‌లో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు దారోజు జానకి రాములు ఫౌండేషన్ చైర్మెన్ దారోజు భాగ్యరాజు తెలిపారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదు నుండి ప్రముఖ ఐటి, ఫార్మాతో పాటు అనేక కంపెనీలలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ నియామాలకు జరిగే ఉద్యోగ మేళాకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత హాజరు కావాలని కోరారు. జాబ్ మేళాలో పదవతరగతి నుండి పీజీ చదివిన వారికి వారి అర్హతలు, అనుభవం ప్రకారం ఉద్యోగ కంపెనీలు ఉదయం 10 గంటల నుండి జరిగే జాబ్ మేళా ఇంటర్వ్యూలో పాల్గొని, అదే రోజు సాయంత్రం నియామక పత్రాలు పొందవచ్చని చెప్పారు. 100 కంపెనీలతో 3000 ఉద్యోగ నియామకాలకు వయో పరిమితి లేదని పేర్కొన్నారు. వేతనాలు 15 వేల నుండి 50 వేల వరకు పొందవచ్చని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు రెండు రెజ్యుమెలు, పది పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకుని రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం మారిండి ప్రవీణ్ ను ఫోన్ నంబర్లను 9059751105, 7780526307 సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో వీరండి ప్రవీణ్, మధు, గోపాల కృష్ణ, సందీప్, శివ, ఆకాష్, సిద్దు, నాగేంద్ర చారి, కనకయ్య, గణేష్ పాల్గొన్నారు.

'బుద్ధుని బోధనలను అనుసరించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట



గౌతమ బుద్ధుని బోధనలను ప్రతి భారతీయుడు అనుసరించాలని ప్రముఖ న్యాయవాదులు, సంఘమిత్ర ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, బౌద్ధ ఉపాసకులు తల్లమల్ల హసేన్, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు గంపల అంతయ్య, మిరియాల మధులు అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా సూర్యాపేట శాఖ సంఘమిత్ర ఎడ్యుకేషనల్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో సద్దామా ఉప్పోత్సవ 2025 క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ వసంత సత్యనారాయణ పిల్లే, డిప్యూటీ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ మెంబర్ బోల్లెద్దు వెంకటరత్నం, న్యాయవాది ఏడిండ్ల అశోక్, విశ్రాంత తసిల్దార్ బిఎస్ఐ జిల్లా నాయకులు పెరుమాళ్ళ రాజారావు ,చెల్లోజు రమణాచారి, నామా వీరయ్య, నామా నాగయ్య గుండమల్ల రాజు, ఉబ్బపల్లి బాలయ్య గంపల నాగమణి, నాగాటి జోసెఫ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలి

- మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్

నవతెలంగాణ-సూర్యాపేట

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. రేషన్ కార్డుల అర్హుల జాబితా ఏ విధంగా నిర్ణయించారో కూడా తెలవడం లేదని పేర్కొన్నారు. అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లోనే నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. మళ్లీ గ్రామసభలు వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనటం కాంగ్రెస్ కాలయాపనకు నిదర్శమని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

రేపు విశ్రాంత ఉద్యోగుల ధర్నా

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వరు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ సంస్థల్లో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్ మంజూరు చేయాలనే తదితర డిమాండ్లతో ఈనెల 21న హైదరాబాద్‌లోని బర్కత్ పూర ప్రావిడెంట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో ఆర్టీసీ, సహకార బ్యాంకు, సిమెంటు తదితర సంస్థల్లో సుదీర్ఘ కాలం పని చేసిన వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి పెన్షన్ లేదన్నారు. ప్రావిడెంట్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ నిర్ధారించటంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగి మరణం చెందితే వారి వారసులకు పెన్షన్ చెల్లింపులు జరగటం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే ధర్నా ను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని బిక్కుమల్లలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రాత్రి వేళల్లో తరలిస్తున్న ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తరలించారు. స్థానికులు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బిక్కుమల్ల శివారులో గల పాలేరు వాగుల్లో ప్రభుత్వం ఇసుక రిచ్‌గా గుర్తింపు పొందిన వాగు నుండి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రతిరోజు రాత్రి సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో 10 ట్రాక్టర్లు ప్రభుత్వం నిర్ణయించిన మన ఇసుక మనవాహనం యాప్‌లో ప్రభుత్వానికి 20వేల చొప్పున డిడి కట్టుకొని ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ తాము ఇసుకను గృహ నిర్మాణాల నిమిత్తం తరలిస్తున్నామని తెలిపారు. ఇతను సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, వారి సహకారంతో అనునిత్యం రాత్రి వేళల్లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని స్టేషన్ కు తెచ్చామని పేర్కొన్నారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు.

ఉపాధిలో ఆధార్ సీడింగ్ చేయాలి

- డీఆర్డీఓ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వి.అప్పారావు



నవతెలంగాణ-మునగాల

ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఆధార్ సీడింగ్ బ్యాంకు ఎక్కౌంట్ సీడింగ్‌ను పూర్తి చేయాలని డీఆర్డీఓ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వి.అప్పారావు తెలిపారు. ఆదివారం ఉపాధి హామీ కార్యాలయంలో ఆయన అక్కౌంట్స్ డేటా ఎంట్రీని పనుల ప్రొగ్రెస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి గ్రామ సభల నిర్వహణ అధికారుల పని విధానంపై తగు సూచనలు చేశారు. మరియు ఉపాధి హామీ పనులు అన్ని ప్రోగ్రెస్‌లోకి తీసుకోని రావాలని, ఉపాధి హామీ పథకం పనులు ప్రజలందరికీ ఉప యోగకరంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అన్ని గ్రామాలలో వున్న కూలీలకు అధిక సంఖ్యలో పను లు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమే ష్ దీన్ దయాల్, ఎంపిఓ దారా శ్రీ నివాస్, ఎపిఓ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగం పూర్తిస్థాయి అమలు కోసం పోరాటం

- ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం



నవతెలంగాణ-సూర్యాపేట

భారత స్వాతంత్ర సంగ్రామ ఆకాంక్షల ప్రతిబింబమే భారత రాజ్యాంగం అని, ఆ భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయి అమలు కోసం మరో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం స్థానిక తిరుమల గ్రాండ్ హొటల్‌లో ప్రజాస్వామిక వేదిక నిర్వహించిన 75 ఏండ్ల భారత రాజ్యాంగం గమ్యం-గమనం సెమినార్లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి ఆర్టికలు ఎంతో శాస్త్రీయంగా ఎంతో మేథోమదనంతో చర్చలు జరిపి తయారు చేసుకున్నదని ఆయన పేర్కొన్నారు. కొంతమందికి ఈ రాజ్యాంగం జీవన ఆధార గ్రంథమైతే అవినీతి పాలకులకు ఇది ప్రతిబంధకంగా మారిందని పేర్కొన్నారు. అందుకనే ఈ అవినీతి పాలకులు రాజ్యాంగం మార్చటానికి కుట్రలు పన్ను తున్నారని ఆయన విమర్శించారు. మరొక వక్త సెంటర్ ఫర్ దలిత్ స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్కరికి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. భారత దేశ చారిత్రక పరిణామాలను వివిధ రకాల వ్యవస్థలను అధ్యయనం చేసి భారత ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం నిర్మించారని ఆయన తెలిపారు. మరొక వక్త నల్సార్ న్యాయ శాస్త్ర ఆచార్యులు మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం కంటే ముందు ఉన్న అన్ని శాస్త్రాలు కులాన్ని మతాన్ని ప్రజలను వేరు చేసినట్టుగా ఉన్నాయని భారత రాజ్యాంగం మాత్రమే ప్రజలందరూ ఒకటేనని సమానత్వమే లక్ష్యమని భారత రాజ్యాంగ పీఠిక ద్వారా ప్రకటించడమే గొప్ప విప్లవం అని అన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ మాట్లాడుతూ రానున్న కాలంలో ఈ సాంప్రదాయక రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు మేనిఫెస్టోలను కాలనీ రాజ్యాంగం అమలు అనే ఒక ఏకైక మేనిఫెస్టో తోటే తెలంగాణ కానీ ఇతర జాతీయ రాజకీయాలు కానీ కొనసాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దాని ద్వారా మాత్రమే అవినీతి రహిత పాలనతో కూడుకున్న భారతదేశాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ సమావేశానికి తండు నాగరాజు గౌడ్, కిరణ్ ముదిరాజ్, కొంచెం చంద్రకాంత్, మచ్చల గోపి లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

వేణుగోపాల్ రెడ్డి స్ఫూర్తిని కొనసాగిద్దాం

మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి పాటుబడదామని ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. కొండేటి వేణుగోపాల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ విద్యార్థి యువజన సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వేణుగోపాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో అమరవీరుల త్యాగాలను కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. అమరుల ఆశయ సాధన కోసం ముందుకు కొనసాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, భైరి రమేష్, బొడ్డు శంకర్, జాటోత్ శీను, కోల్లు కృష్ణారెడ్డి, వినయ్‌గౌడ్, సూర్యనారాయణ,ఏనుగు మధుసూదన్, యాకోబురెడ్డి, సతీష్, ఫరీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులైనా.. ఖాతాలో పడని బోనస్



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

వానా కాలంలో సన్నరకాల వరి పండించిన రైతులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మండల వ్యాప్తంగా మరింత ఉత్సాహంతో సన్న రకాలను రైతులు సాగు చేశారు . ఏ రకాలు పండిస్తే బోనస్ ఇస్తారో వ్యవసాయ శాఖ ముందుగానే ప్రకటించింది. ఈ సీజన్లో రెండు రకాల సన్నాలను సాగు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ డబ్బులు వస్తాయని రైతులు మురిసిపోయారు. తీర ధాన్యం విక్రయించాక ప్రారంభంలో కొందరికి మాత్రమే బోనస్ ఖాతాలో జమైంది. ఇంకా పలువురు రైతులు డబ్బులు ఎప్పుడు పడతాయని ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం దాన్యాన్ని విక్రయించిన నాలుగైదు రోజుల వ్యవధిలోనే రైతుల ఎకౌంట్లో నగదు జమ చేస్తున్నా, బోనస్ చెల్లింపులో మాత్రం జాప్యం జరుగుతుంది. దీంతో తమకు బోనస్ ఎప్పుడు వస్తుందోనని అన్నదాతలు ఎదురుచూస్తున్నారు.

బోనస్ డబ్బుల కోసం నిరీక్షిస్తున్నాం: రమేష్ (రైతు-కందగట్ల)



పండించిన సన్నరకం ధాన్యాన్ని స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రంలో 164 బస్తాలు విక్రయించాను. నెలరోజులు దాటినా బోనస్ డబ్బులు పడలేదు. సంబంధిత అధికారులను అడిగినా ఎలాంటి సమాధానం చెప్పడం లేదు.

రైతు ఖాతాలలో బోనస్ డబ్బులను వెంటనే జమ చేయాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరే అప్పయ్య



ధాన్యం కొనుగోలు జరిగి నెలలు కావస్తున్నా రైతులకు ఇప్పటివరకు బోనస్ డబ్బులు జమ కాలేదు. ధాన్యం అమ్మిన డబ్బులు రైతులందరికీ ఖాతాలో జమ అయిన బోనస్ డబ్బులు మాత్రం కొంతమంది రైతులకే వచ్చాయి. ప్రభుత్వము వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బోనస్ డబ్బులను రైతుల అకౌంట్లోకి జమ చేయాలి.

అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇస్తాం: కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేయడం జరుగుతుందని రాలేదని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామసభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవాకేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హులకు రేషన్‌కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కోసం చేసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామన్నారు.ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదే

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పిస్తానని తెలిపారు. అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో నిజమైన లబ్దిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని.కాంగ్రెస్ పేదల పార్టీ అని,నిజమైన లబ్దిదారులను గుర్తించి న్యాయం చేస్తుందని తెలిపారు.

ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన చింతల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ సతీమణి పోత్నక్ రోజా శనివారం రాత్రి మృతి చెందారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమోద్ సతీమణి రోజా మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, పీఏసీఎస్ భువనగిరి చైర్మెన్ నోముల పరమేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, జిల్లా నాయకులు కుతాడి సురేష్, మోతె మనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోత్నక్ ప్రమోద్‌కుమార్ సతీమణి రోజా మృతి

- ప్రముఖుల నివాళులు

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ సతీమణి రోజా అనారోగ్యంతో హైదరాబాదులో యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 6 గంటలకు మృతి చెందారు.ఆదివారం భువనగిరి పట్టణ మీనానగర్‌లో పోత్నక్ ప్రమోద్‌కుమార్ సగృహంలో రోజా మృతదేహానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, బాలలక్ష్మీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరికరి ప్రీతం, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వాణి విద్యాలయంలో స్వర్ణోత్సవాలు

- ఉపాధ్యాయులకు, సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



క్రమశిక్షణకు, ఏకతకు చిహ్నమైన శ్రీవాణి విద్యాలయంలో చదువుకోవడం విద్యార్థులకు గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం భువనగిరి పట్టణం శ్రీ సాయి కన్వెన్షన్‌హాలులో శ్రీ వాణి విద్యాలయం 50 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీవాణి విద్యాలయం స్వర్ణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రార్థనతో మొదలైన ఈ ఉత్సవాలు సాయంత్రం వరకు జాతీయగీతంతో ముగింపు జరిగింది. వివిధ హోదాల్లో పనిచేసిన విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన నాటి, నేటి ఉపాధ్యాయులను, సిబ్బందిని, ఆయాలను ఘనంగా సన్మానించారు. శ్రీవాణి విద్యాలయం ఏర్పాటుచేసిన ఫౌండర్ కమిటీ సభ్యులతో పాటు నేటి అభివృద్ధి కమిటీ వారికి జ్ఞాపికలతో సత్కరించారు. సుమారు 1500పైగా మంది విద్యార్థులు పాల్గొని గ్రూపులతో ఫోటోలు దిగారు. చిన్ననాడు ఆడుకున్న గోటీలు, గిల్లి కామ నుండి క్రికెట్ ఆధునిక క్రీడల ఎగ్జిబిషన్ను పలువురిని ఆకట్టుకుంది. దృశ్య రూపకాలు పాటలతో, నృత్యాలతో ఆద్యాంతం సభా ప్రాంగణం మారుమోగిపోయింది. స్కూల్‌లో చేసిన సభా కార్యక్రమాన్ని తో పాటు సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు. జూనియర్లను సీనియర్లను ఒకరినో కరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాల తెలుగు మీడియం నుండి ఆంగ్ల భాష మీడియంలోకి దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అందులో భాగంగా పాఠశాలకు నగదును అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నిర్వాహకులు పడమటి జగన్ మోహన్ రెడ్డి, దొంత లక్ష్మణ్, మంచాల శ్యాం, గంజి రమేష్, కాచం రాము, పొద్దుటూరి నాగేందర్, బెలిదే గణేష్, కొలుపుల వివేకానంద, లక్కిరెడ్డి పూర్ణచందర్, శ్రీవాణి, శిరీష బాలాంబల్, సరిత, శారద, లలిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయాల పునర్నిర్మాణానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన బి .జ్ఞానేందర్ రామచంద్ర స్వామి, ఆంజనేయ స్వామి దేవలయాల మరమ్మతులకు, గుడి వంటశాల గది నిర్మాణానికి సాయిగూడెం గ్రామనికి చెందిన బయ్యా జ్ఞానేందర్ రూ.లక్ష ఇస్తానని ఒప్పుకుని రూ.50వేల నగదును వెంటనే ధర్మ జాగరణ కమిటీ గౌరవ అధ్యక్షులు రావి మధుసూదనరెడ్డికి. ప్రధాన కార్యదర్శి ఉదరి రాములుకు గ్రామపెద్దల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984,85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ప్రకాష్‌గార్డెన్స్‌లో నిర్వహించారు.వివిధ ప్రాంతాలలో నివసిస్తూ ,వివిధ రంగాలలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలిసి తమ చిన్ననాటి ముచ్చట్లను జ్ఞాపకం చేసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు ఒకే వేదిక వద్ద కలిసిన సందర్భంగా ఒకరికొకరి బాగోగులు తెలుసుకొని భవిష్యత్తులో కూడా ఇలాగే కలిసి ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పగడాల రాంబాబు, తిరునగరి శ్రీనివాస్, బజ్జూరి రవీందర్, చోల్లేటి కనక భూషణం, ఉప్పలయ్య, పడిగెల రాజేశ్వర్, సముద్రాల శ్రీనివాస్, కటకం సుభాష్, చిట్టిమల్ల భాస్కర్, ఎండి.అబ్దుల్, సముద్రాల శివ, విజయ్‌కుమార్, ఎండి.సీరాజుద్దీన్, ఖలీల్, లుంబా, పద్మలత, పద్మ, అనురాధ, విజయ లక్ష్మి, ఇందిరా, రాజేశ్వర్‌రెడ్డి, రాములు, బీరు మల్లయ్య, ఎండి.అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

జన్నె భిక్షపతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-మోటకొండూర్

గొర్ల కాపరి జన్నె భిక్షపతి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు మండలంలోని మాటూరు గ్రామ రెవెన్యూ శివారులోని జన్నె భిక్షపతి గొర్రెల మందపై శనివారం రాత్రి వీధికుక్కలు దాడి చేయగా 12 గొర్రెలు చనిపోయాయయని,15 గొర్రెలకు తీవ్ర గాయాలవ్వడంతో రూ.2.50 లక్షల నష్టం వాటిల్లిందన్నారు.ఆదివారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు మండలం మాటూరి గ్రామ రెవెన్యూ శివారులోని గొర్రెల మందల వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలించి గొర్రెల పెంపకందారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధికుక్కలు గొర్రెల మందలపై దాడి చేసి12 గొర్రెలను చంపివేశాయని 15 గొర్రెలను గాయపరిచాయని తెలిపారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ,పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని,గాయపడిన జీవాలకు పశు సంవర్థక శాఖ అధికారులు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెల కాపర్లు స్థానిక పశు వైద్యాధికారులకు ఉదయం 9 గంటలకు సమాచారం అందించినప్పటికీ డాక్టర్లు నిర్లక్ష్యం వహించి 12 గంటల వరకు రాలేదని విమర్శించారు.జిల్లా కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కో గొర్రెకు రూ.10వేల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాటూరు మాజీ సర్పంచ్ జన్నె సిద్దులు,సంగి రాజు,శ్రీను,రవి,మల్లేశ్,రేగు మల్లేష్,దడిగె అయిలయ్య,దేవరాజు స్వామి,నోముల సత్తయ్య,చిందం సిద్దులు పాల్గొన్నారు.

21 నుంచి 24 వరకు గ్రామ సభలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల మంచి మధ్యాహ్నం వరకు అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఆయా తేదీలలో జరిగే గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డుల వివరాలు గ్రామ సభ ముందు ఉంచబడతాయన్నారు.

ఎయిమ్స్‌లో సరిపడా వైద్య సిబ్బందిని నియమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-బీబీనగర్



ఎయిమ్స్ హాస్పిటల్‌లో సరిపడా వైద్య సిబ్బందిని నియమించి అన్ని రకాల వైద్యం సేవలందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏకైక సంస్థగా బీబీనగర్‌లో ఉన్న ఏయిమ్స్ హాస్పిటల్ పనులు నత్తనడకన నడవడం వల్ల నిర్మాణమై ఉన్న భవనాల్లో వైద్య సేవలు ప్రారంభించినప్పటికీ పూర్తిస్థాయి వైద్య సేవలు అందుకే పోవడం వల్ల ప్రజలు నేటికీ ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అన్ని రకాల స్పెషలైజేషన్ డాక్టర్స్‌ను, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.అవుట్సోర్సింగ్ విధానంలో హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ బాయ్స్, సిబ్బందిని భర్తీ చేసే విషయంలో సదరు కాంట్రాక్టర్ లక్షల రూపాయలు తీసుకొని నియమిస్తున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ లైసెన్స్‌ను రద్దుచేసి అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓపీ సేవలకు పరిమితమైన వైద్య సేవలు దీర్ఘకాలిక రోగాలకు, యాక్సిడెంట్ లాంటి ఎమర్జెన్సీ అందించట్లేదని అంతేకాకుండా ప్రసూతి సేవలు కూడా డాక్టర్స్ లేరనే నెపంతో డెలివరీలు చేయడం లేదన్నారు.బీబీనగర్ ఎయిమ్స్ సుమారు పది జిల్లాల ప్రజలు వైద్య సేవల కోసం వస్తున్నారని, వారికి సరైన వైద్యం అందకపోవడం వల్ల తిరిగి ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళ్లి లక్షల రూపాయలు వెచ్చిస్తు న్నారన్నారు.ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఎరుకల భిక్షపతి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్‌రెడ్డి,నాయకులు సయ్యద్ ఉమర్, ఓవల్దాస్ సతీష్, పొట్ట యాదమ్మ ,రేసు రామచంద్రారెడ్డి, బండారు శ్రావణ్, మాదారంశివకుమార్, మంద కిరణ్‌కుమార్, కంచి మేకల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గుట్టలో భక్తుల రద్దీ

- ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం
- నరసింహున్ని దర్శించుకున్న ఎంపీ లక్ష్మణ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహస్వామి ఆలయం ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది ఉదయం నుండే క్యూలైన్‌లో భక్తులు కిక్కిరిసిపోయారు.కొండ కింద పుష్కరణి వద్ద కూడా భక్తుల తాకిడి కనిపించింది.దర్శనం అనంతరం ప్రసాద విక్రయాలకు భక్తులు పోటెత్తారు.ధర్మ దర్శనానికి మూడుగంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది.రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ కుటుంబ సమేతంగా లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు.వారికి



ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆశీర్వచనం చేయగా ఈవో భాస్కరరావు ప్రసాదాల్ని జ్ఞాపకను అందజేశారు.

నేడు కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవే దాటి నాలుగు మండలాల్లోని 40 గ్రామాలకుపైగా రాకపోకలు (ప్రయాణం) కొనసాగించడానికి అండర్ పాస్ నిర్మాణం చేయాలని ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య , కో- కన్వీనర్లు మండడి సిద్ధారెడ్డి పిలుపునిచ్చినారు.అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి, వలిగొండ,మోటకొండూరు, ఆత్మకూరు మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడం వల్ల రోడ్డు దాటుతూ వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిశాయని ఆవేదన వెలిబుచ్చారు. అనేకమంది ఆక్సిడెంట్ లో కాళ్ల చేతులు పోగొట్టుకొని





అంగవైకల్యంతో అప్పుల పాలై బతుకు జీవుడా అని బతుకుతున్నారని తెలిపారు. పాలకులు , ప్రజాప్రతినిధులు మారినా, ప్రభుత్వాలు మారినా ఆయా గ్రామాల ప్రజల బతుకులు మాత్రం మార్పు లేదన్నారు. కేవలం ప్రజలను ఓట్లప్పుడు ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలను, జవాబుదారీతనాన్ని మాత్రం ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు అమలు చేసి పాటించడం లేదని విమర్శించారు. కనీస జ్ఞానం,పరిజ్ఞానమున్న ఎవరైనా ఒక రోడ్డు వేస్తున్నప్పుడు ఆ రోడ్డు దాటడానికి సరైన మార్గం ఉండాలని ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ చేసి వందలాది మందితో 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేసి అవసరమైతే సడక్ బంద్, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ భూములకు మాత్రమే రైతు భరోసా

- భువనగిరి ఆర్డీఓ ఎం.కృష్ణారెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలను అందించేందుకు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం బొమ్మలరామారం మండలకేంద్రంలోని 68,70 సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమికి మాత్రమే



రైతు భరోసా వర్తిస్తుందని,అర్హుల ఎంపిక ఎంతముఖ్యమో అనర్హుల ఏరివేత కూడా అంతే ముఖ్యమన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూభారతి (ధరణి)పోర్టల్లో నమోదైన భూములకే రైతు భరోసా లభిస్తుందన్నారు.ప్లాట్లు, రాళ్లు,రప్పలు,లే అవుట్ల వంటి భూములకు రైతుభరోసా నుండి తొలగించాలని అదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగుపథకాలను లబ్దిదారులకు అందజేయడంలో ఎలాంటి తప్పొప్పులు లేకుండా పారదర్శకంగా సర్వేను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయఅధికారి దుర్గేశ్వరి, కే.వెంకట్‌రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరం తొలగించడం పట్ల రైతు జేఏసీ వినూత్న నిరసన

నవతెలంగాణ-రాజపేట



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని గాంధేయమార్గంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న రైతు జేఏసీని భయ భ్రాంతులకు గురి చేస్తూ దీక్షా శిబిరం పోలీసులచే తొలగింప చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఎంతవరకు న్యాయమని రైతు జేఏసీ మండలకమిటీ ప్రశ్నించింది. ఆదివారం రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహం కూడలి వద్ద నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రిలే దీక్ష చేస్తున్న రైతు దీక్ష శిబిరాన్ని తొలగించడం సబబు కాదన్నారు.రాజపేట పైభాగాన గోదావరి నది జలాలు పొడుతున్నాయని తమ చెరువులు మాత్రం బోసిపోయాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మల్ల గూడెం, సింగారం, పాముకుంట, రాజపేట, కురారం, జాల, పారుపల్లి గ్రామాల్లో చెరువులు నింపేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తిరుమలేష్, జస్వంత్, సిద్దులు, భాస్కర్, రాజు, శంకర్,లింగం,గ్రామరైతులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన యాదయ్య

- బహుజన కవితా భాస్వరం డాక్టర్ బెల్లి యాదయ్య

నవతెలంగాణ-రామన్నపేట

డాక్టర్ బెల్లి యాదయ్య ఈ ప్రాంతానికే కాదు.. తెలుగు సాహిత్యానికే వన్నెతెచ్చారని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి అన్నారు. ప్రముఖ కవి, రచయిత డాక్టర్ బెల్లి యాదయ్యకు అలిశెట్టి ప్రభాకర్ పురస్కారం వచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, సాహిత్య ప్రియుల ఆధ్వర్యంలో ఆదివారం బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన స్థానిక వివేకానంద హైస్కూల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లి యాదయ్య తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గ్రామీణ ప్రాంతా నేపథ్యాలకు నిలువుటద్దమన్నారు. రచనా శైలితో విద్యార్థులనే కాకుండా సమాజాన్ని కూడా చైతన్యం చేస్తున్నారన్నారు. బహుజన కవితా భాస్వరం డాక్టర్ బెల్లి యాదయ్య అని, కవులకు సామాజిక బాధ్యత ఉండాలని, సమాజంలో జరుగుతున్న అంతరాలపై, అసమానతలపై, వెనకబాటుపై రచనలు చేయాలని దానిని ఆచరించి చూపినవాడు బెల్లి యాదయ్య అన్నారు. మట్టి స్పర్శ లేకుండా కవిత రాస్తే నిలబడదని అది తెలిసిన యాదయ్య బహుజన సాహిత్యంలో ఆయన అగ్రగామిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కవి పిల్లలమర్రి రాములు, ప్రజా గాయకుడు పీవీ.రమణ, విశ్రాంత ఉపాధ్యాయులు, వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్, టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యదర్శి బాసరరాజు యాదగిరి,



ప్రజావాగ్గేయకారుడు చింతల యాదగిరి, కుక్కడపు రమేష్, గెజిటెడ్ అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడు మెరుగు లింగయ్య, నీలా ఐలయ్య, మేడి మధుబాబు, కళ్లెం ధనుజ, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, కందుల హనుమంతు, నీలా ఐలయ్య, మునికుంట్ల లెనిన్, మెట్టు శ్రవణ్ కుమార్, పండుగ రాజమల్లు, తుర్కపల్లి నరేష్, కళ్లెం ధర్మలీల, పొట్లచెరువు గాయత్రి, మేకల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్లుగీత కార్మికుల మహాధర్నా

నవతెలంగాణ-అడ్డగూడూరు

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు నేడు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడ్డగూడూర్ గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులుగౌడ్ కోరారు.మండలకేంద్రంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా రూ.2.67కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 17వేల మంది కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికునికి రక్షణ మోకులను తక్షణమే అందించాలని కోరారు.50 ఏండ్లు దాటిన ప్రతి గీత కార్మికునికి రూ.4వేల పెన్షన్ తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మీపాతి, గడ్డం శ్రీహరి, గడ్డం సోమన్న, గోదాల రాములు, నిమ్మలయాదయ్య, పులిపలుపుల కృష్ణమూర్తి, పులిపలుపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పై నుండి కింద పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలపరిధిలోని గోకారం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మద్దెల మారయ్య(58) ఉదయం గీతవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడి కింద పడడంతో అతని కాలు విరిగినది. క్షతగాత్రున్ని భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సుప్రజ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.అతనికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని కోరారు. రేపు జరగబోయే కలెక్టర్ ఆఫీస్ నందు కల్లుగీత కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం, కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు పలుసం స్వామి, తోలుపు నూరి శంకరయ్య, కొండూరు సత్తయ్య కోరారు.

గొర్రెల మందపై వీధికుక్కల స్వైరవిహారం

- 20 గొర్రెలు మృతి

నవతెలంగాణ-మోటకొండూరు

గ్రామాల్లో వీధికుక్కల దాడి రోజు రోజుకూ విపరీతంగా విస్తరిస్తోంది. చిన్న పిల్లలు ,మూగ జీవాలని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేస్తున్నాయి .వివరాల్లోకి వెళ్తే ..మండలంలోని మాటూరు గ్రామంలో గొర్రెల కాపరి అయిన జన్నె భిక్షపతి రోజూ వారిగా గొర్లను మేపి శనివారం తన వ్యవసాయ క్షేత్రంలో ఉండబడిన గొర్ల దొడ్డిలో తోలి ఇంటికి వెళ్లడంతో వీధికుక్కలు ఆదివారం ఉదయం 3 గంటల సమయంలో మందలోకి చొచ్చుకెళి గొర్లను విచక్షణా రహితంగా కొరికాయి.అదే సమయానికి వెళ్లిన గొర్ల కాపరి ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా పడి మృత్యువాత చెందిన గొర్లను చూసి బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు.సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వాపోయాడు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.పశు వైద్య అధికారి శ్రీకాంత్ పంచనామా నిర్వహించారు.

పెరిక క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్నారం గ్రామంలో పెరిక కుల నూతన క్యాలెండర్‌ను పెరిక కుల జిల్లా అధికార ప్రతినిధి కోటసుధాకర్ ఆదివారం ఎన్నారం గ్రామంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మద్ది రమేశ్, ఉపాధ్యక్షులు బొట్టు నరహరి, మద్దె పెద్దకృష్ణ, చిన్న క్రిష్ణ, కొక్కు చిత్తరంజన్, బొట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు గీత కార్మికుల ధర్నా జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూజారికుమారస్వామి కోరారు.ఆదివారం ఆలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా గీతా కార్మికుడికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.2.67 కోట్లు బాధిత కుటుంబాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల అందరికీ సేఫ్టీ మోకులు, పెన్షన్లు రూ.4వేలు, ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, నాయకులు నల్లమాస తులసయ్య, బొమ్మకంటి బాలరాజు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, సూతగాని రాజయ్య, భీమగాని నర్సింహ, బొమ్మకంటి అంజయ్య మొరిగాడి భాస్కర్ దితరులు పాల్గొన్నారు.

డి.నాగారం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి ఆదివారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల,రైతు భరోసా రికార్డులను ఆకస్మికంగా పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల జాబితాను తప్పుడు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 21 నుంచి 24 వ తేది వరకు అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమపథకాల జాబితాను గ్రామసభలలో ప్రదర్శిస్తారన్నారు. జాబితాలో నిజమైన లబ్దిదారులకు అవకాశం రాకుంటే అక్కడికక్కడే కొత్తగా దరఖాస్తు చేసుకున్న అవకాశం ఉందని సూచించారు. మండలంలో 26 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తారని అన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలు నిరంతర పక్రియ అన్నారు.ఈ జాబితాలో పేరు రాకుంటే మరొకసారి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఆయన వెంట చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ అధికారి వి.శేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సందీప్‌కుమార్,మండల వ్యవసాయ అధికారి నాగరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాదికాలంగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం

నవతెలంగాణ-అడ్డగూడూరు

ఏడాదికాలంగా సర్పంచ్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించలేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ విమర్శించారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలవ్యాప్తంగా గత ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్టు వ్యహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉండేదన్నారు.అదే తీరును ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు ఆవిధంగా ఆలోచన చేస్తున్నారని విమర్శించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,శీలం శ్రీను,గుడెపు ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోత్కూర్

ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ కోరారు. మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో పార్టీ రాష్ట్ర మహాసభల ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు.మహాసభలకు ముఖ్య అతిథితులుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరాత్, బీవీ.రాఘవులు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, చిప్పలపల్లి మల్లమ్మ ఎల్లారెడ్డి, అంజిరెడ్డి, భిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 20, 2025 | www.navatelangana.com

దొడ్డ నరసయ్య ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో దొడ్డ నరసయ్య 26వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో దొరలు జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దళ కమాండర్‌గా ఉండే పేదల పక్షాన నిలబడి పోరాడిన చరిత్ర దొడ్డ నరసయ్యది అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, మామిడి వెంకయ్య, జడ వెంకయ్య పాల్గొన్నారు.

త్రిబుల్ రైడింగ్ చేస్తే కేసులు: ఎస్సై

నవ తెలంగాణ-మద్దిరాల

ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరన్న వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం గోరంట్ల స్టేజ్ వద్ద ట్రిపుల్ రైడింగ్ పై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. దీనిని కట్టడి కి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుం డా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. వాహనదారులు, పాదచారులు నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరసోములు, పోలీస్ సిబ్బంది నాగుల్ మీరా సతీష్ వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా..

ఫిబ్రవరి 05న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 05న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు.దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. ఏప్రిల్ 01 నుండి దేశంలో అమలులోకి తీసుకువస్తున్నాడని వాటిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో కార్మికుల పని గంటలు తగ్గించాల్సింది పోయి కార్మికుల పనిగంటలు వారానికి 90 గంటలు ఉండాలనే చర్చలు చేస్తున్నారన్నారు. పలితంగా కార్మికుడు రోజు 18 గంటలు పనిచేసే యంత్ర ల ఉండాలని కార్పొరేట్ యాజమాన్యాల ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు.కార్మికుల హక్కులను కాపాడాలన్నారు.కార్మికచట్టాలను పునరు ద్ధరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సర కాలంగా దేశవ్యాప్తంగా 750 మంది రైతులు ప్రాణత్యాగాలు చేసి పోరాడారని గుర్తుచేశారు.నాడు దేశ పార్లమెంట్ సాక్షిగా వ్యవసాయచట్టాలను రద్దుచేస్తామని ప్రకటించిన మోదీ నేడు ఆ చట్టాలను గెజిట్ రూపంలో, నోటిఫికేషన్ రూపంలో మళ్లీ అమలులోకి తీసుకురావాలని కుట్ర చేస్తున్నాడని విమర్శించారు.ఉపాదిహామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుందని విమర్శించారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, బోడ భాగ్య పాల్గొన్నారు.





పేదలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అన్యాయం చేస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్మిక, కర్షక ఐక్యత సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చి పని గంటలు పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి గురిచేస్తున్నదని ఆరోపించారు. రోజుకు 12 గంటల పని విధానంతో కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు. రైతన్న వ్యతిరేక విధానాలను తీసుకొచ్చి వ్యవసాయం కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను కార్మిక రైతులను వివరించేందుకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు విధానాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకొని చైతన్య వంతులై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర, జిల్లా నాయకులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, రెమిడల పరుశురాములు, మాలోతు వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిలుట్ల సైదులు, నాయకులు సత్యనారాయణ రావు, కోడి రెక్క మల్లయ్య వేణుధర్ రెడ్డి, వాడపల్లి రమేష్, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, దయానంద్, రామారావు, వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడటౌన్



మాయ మాటలతో ప్రజలను మోసం చేసి అమలకు నోచుకోని హామీలను ఇచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ శ్రేణులు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం దుర్గాపురంలోని వారి నివాసంలో కోదాడ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన జరిగిన పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న పార్టీ తమదేనని మరల అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు తమ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి సాగిస్తున్న పాలనను గడపగడపకు తీసుకువెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేదర లలిత, మామిడి రామారావు, కోఆప్షన్ సభ్యులు సాధిక్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, సంపేట ఉపేందర్, కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య, ఇమ్రాన్ ఖాన్, బత్తుల ఉపేందర్, చీమ శ్రీను, అబ్దుల్ రహీం, అబ్బు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఐకమత్యం పెంపొందింపు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



క్రీడాకారులలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదపడతాయని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య స్మారక ఉమ్మడి జిల్లా షటిల్ డబుల్స్, క్రికెట్‌క్రీడలను ప్రారంభించారు. అంతకుముందు నోములనర్సింహయ్య చిత్రపటానికి పూలమాలలేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు.విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కొంతమంది యువత చెడువ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు, కౌన్సిలర్లు గాజుల సుకన్య, గర్షకోటి సైదులు, నాయకులు కొండ వెంకన్న, లింగాల వెంకన్న, యాసారపు వెంకన్న, మట్టిపల్లి వీరు, మినీ స్టేడియం అధ్యక్షులు కొండ యాదగిరిగౌడ్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నోముల గోవిందరాజులు, బొజ్జ సుందర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గసభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం కనగల్ మండలకేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు, కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు, రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందన్నారు.సీపీఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ అన్నార్కు ప్రజాస్వామ్యం,లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యులు కందుల సైదులు, సుల్తానా, బోగారి భిక్షం, రాంబాబు, వెంకన్న, నాగమణి పాల్గొన్నారు.

నిడమనూరు: ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని 4వ మహాసభల వాల్ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న 25న గొప్ప భారీ బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు సీపీఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక, కర్షక, రైతులు, పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, వింజమూరి శివ, కుంచం శేఖర్, బొడ్డు లింగయ్య, శంకర్,ఎల్లయ్య రావులపాటి శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

నెలకో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తాం

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడిత నియోజకవర్గమని ఫ్లోరైడ్‌తోపాటు కంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, కంటిచూపు మెరుగయ్యేంత వరకు నెలకొక మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి, ఫినిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీతో కలిసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందించి కనుచూపు మెరుగుపరచడమే తమ లక్ష్యమన్నారు.నియోజకవర్గంలోని ప్రజలు కంటి సమస్య వల్ల సొంత పని చేసుకోలేక కృంగిపోతున్నారని, అటువంటి వారికి ఉచితంగా వైద్యం అందించి, ఉచితంగా ఆపరేషన్లు చేయించి కనుచూపు మెరుగయ్యేంత వరకు విడతల వారీగా డాక్టర్లతో సమీక్ష చేయించి మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. శిబిరంలో 1000 నుండి 1200 మందికి వైద్యం చేయించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు.సామాజిక సేవ చేస్తున్న శంకర కంటి ఆస్పత్రికి, ఫినిక్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, వట్టికోటి శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాశం సురేందర్‌రెడ్డి, పాల్వాయి జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జాల వెంకన్నయాదవ్, దేశిడి యాదయ్యగౌడ్, ఎండి అన్వర్, ఆరేళ్ల సైదులు, జిట్టగోని సైదులు పాల్గొన్నారు.

25 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ-కేతేపల్లి

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను, 25న జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు కోరారు. ఆదివారం కేతేపల్లి మండలకేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బొజ్జ చిన్నవెంకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుంది ఒక కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. పేదలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు.మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక,కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాజీ సర్పంచ్ హేళ అశోక్‌రెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, మండల నాయకులు ఊర ఎల్లయ్య, ఈరబోయిన సౌడయ్య, శాఖ కార్యదర్శి బండమీది అంజయ్య, గుండాల కొమరయ్య పాల్గొన్నారు.

చిట్యాల: సంగారెడ్డిలో జనవరి 25, నుండి 28వ తేదీ వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య తెలిపారు.ఈ మేరకు వారు చిట్యాలలో ఆదివారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచకంగా ఈ నెల 25న గొప్ప బహిరంగసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాసభలలో మిగతా మూడు రోజుల పాటు ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటాలు రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండలనాయకులు బొబ్బిలిసుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహా, గుడిసెలక్ష్మీనారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు శంకరయ్య, మారయ్య, పాలమాకుల అర్జున్, నర్సింహా, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

23న ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలమహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 23న చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని షాదీఖానాలో నిర్వహిస్తున్న చౌటుప్పల్ మండల ఎస్ఎఫ్ఐ 24వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ కోరారు. ఆదివారం మున్సిపల్‌కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.మహాసభలకు మండలవ్యాప్తంగా 200 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మండలవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి ఉద్యమ శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు దోనూరి శ్రావణ్, బండారు విక్రమ్, వరుణ్, శివ పాల్గొన్నారు.

రేపు నల్లగొండలో రైతు మహాధర్నా

నవతెలంగాణ-పాలకీడు

ఈనెల 21న నల్గొండ జిల్లా కేంద్రంలో కేటీఆర్ ఆధ్వర్యంలో తలపెట్టిన రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పాలకీడు మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, రైతు భరోసా పై హామీని విస్మరించడం, కౌలు రైతులకు ఆర్థిక సహాయం లాంటి రైతు సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. తదితర అనేక రైతు సమస్యలపై తమ నాయకుడు కేటీఆర్ నిర్వహిస్తున్న ధర్నాకు మండల రైతన్నలు, పార్టీ కార్యకర్తలు విరివిగా తరలిరావాలని ఆదివారం ఓ కార్యక్రమంలో కోరారు.

మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మద్దిరాల

నేడు నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన మహాసభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రాజక్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని, రైతులకు రుణమాఫీ ఇప్పటికీ పూర్తి కాలేదని,అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి,వళ్లపు యాకన్న, సిరంశెట్టి వెంకన్న, గోల్కొండ మల్లేష్, మారెల్లి యాకయ్యా, లావుడ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూమి గుర్తింపు

వతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 831లో వ్యవసాయేతర భూమి మెత్తం 19.38 ఎకరాలుగా సర్వే అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బి.హరి ప్రసాద్, వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, మండల సర్వేయర్ అలెన్ జోసఫ్, విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-బీబీనగర్



భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం బీబీనగర్ మండలపరిధిలోని పెద్ద పలుగు తండాలో నిర్వహించారు.సందర్భంగా గ్రామ ప్రజలకు వివిధ రకాలైన దీర్ఘకాలిక సమస్యలను గురించి వివరించారు.గ్రామాలలో ప్రజలకు ఉన్న ఆరోగ్యం పట్ల వివిధ రకాలైన అపనమ్మకాలను గురించి వారికి తెలియపరిచారు. గ్రామంలోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామం పట్ల శ్రద్ధ వహించి ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినందుకు డాక్టర్ ఆర్గనైజర్ చేసిన లక్ష్మణ్,శివరాంలను అభినందించారు. బీపీ, షుగర్, బీఎండి, న్యూరోపతి, వ్యాధులకు పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు మందులను పంపిణీ చేశారు ,సుమారు 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో 22 ఏండ్లుగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను సుధాబ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని రామాయణ పదకోకిల సంగీత ఆచార్య డాక్టర్ ద్వారం లక్ష్మీ అన్నారు. శనివారం రాత్రి స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 22వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో ఆమె సన్మాన గ్రహీతగా పాల్గొని మాట్లాడారు. ఎక్కడో కర్ణాటక, మద్రాసు ప్రాంతాల్లో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం విశేషం కాదని ఇక్కడ మారుమూల సూర్యాపేట పట్టణంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం గొప్ప విషయం అని ఆమె కొనియాడారు. ప్రపంచానికి గర్వకారణమైన త్యాగరాజును ఆరాధిస్తూ గత 22 సంవత్సరాలుగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్న సుధా బ్యాంకు సేవలను కొనియాడారు. అనంతరం సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, ఎండి పెద్దిరెడ్డి గణేష్‌లు సర సంగీతకారులు ద్వారం లక్ష్మిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు త్యాగరాజ చిత్రపటంతో సుధా బ్యాంకు నుంచి త్రివేణి ఫంక్షన్ హాల్ వరకు సాంప్రదాయ బద్ధంగా వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా,బ్యాంకు డైరెక్టర్లు పోనుగోటి నిర్మల, బోనగిరి భాస్కర్, కమలేకర్ శంకర్లాల్, కక్కిరెని చంద్రశేఖర్, ఏపూరి శ్రావణ్ కుమార్, సుజాత, తోట శ్యామ్,గండూరి శంకర్ తో పాటు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు 1989-90 సంవత్సరం బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇమిడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు.35 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని, ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు .చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.తమకు విద్యను బోధించిన సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.మాకు విద్యను నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-కోదాడటౌన్

వాలీబాల్ క్రీడాకారులకు కోదాడ ఎన్ఆర్ఎస్ ఐఐటి ఫౌండేషన్ కళాశాల వారు అందిస్తున్న సహాయ సహకారం అభినందనీయమని ఎడమ కాలువ మాజీ చైర్మెన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎస్కె బషీరుద్దీన్‌లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కళాశాల వారు అందించిన ఐదువేల విలువగల వాలీ బాల్స్‌ను క్రీడాకారులకు అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్ కు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జట్టు తరపున కెప్టెన్ వహించిన తురక సాయి రాజును శ్యామ్. వెయిట్ లిఫ్టింగ్ లో ప్రథమ బహుమతి సాధించిన ఎస్ పవిత్రులను వీరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ ఎన్ ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వేణుగోపాల్ మై హెూం ఎస్టేట్ మేనేజర్లు చెరుకు అశోక్ విష్ణువర్ధన్ రావు, ఎస్సై కె వెంకటేశ్వర్లు, ఎస్.కె ఖలీద్, మంద శ్రీనివాసరావు, సూర్య నారాయణ రావు, పి కళ్యాణ్ పాల్గొన్నారు.

రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఆరుగాలం కష్టపడుతున్న రైతుకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నందున కేంద్ర ప్రభుత్వం వెంటనే కనీసం మద్దతు ధర చట్టం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం సుందరయ్య భవన్‌లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 1982 జనవరి 19న కనీస మద్దతు ధర చట్టం కోసం జరిగిన సాధారణ సమ్మె వ్యవసాయ కార్మికులను కార్మికులను ఏకం చేసి సాధించిన విజయం ఆ పోరాటంలో అమరులైన అమరత్వాన్ని స్మరించుకుంటూ నాటి నుండి జనవరి 19న కార్మిక,కర్షక ఐక్యత దినోత్సవం జరపాలని జాతీయ కమిటీల పిలుపుమేరకు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు.నాటినుండి సీఐటీయూ రైతాంగ పోరాటాలకు సంఘీభావనిధిగా ప్రతి సభ్యుడు ఒక రూపాయి చొప్పున జనవరి 19న అమరవీరుల గౌరవార్థం సంఘీభావ నిధి అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతాంగం చేస్తున్న పోరాటాలకు



కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నేడు బీజేపీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేటు వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయా రంగంలోకి కార్పొరేట్ విధానాలను తీసుకువచ్చి రైతులను కూలీలుగా మార్చి పనులు లేక ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి దిగజార్చాయని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వహయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తే నేడు బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని అన్నారు. రైతాంగాన్ని కనీస మద్దతుల చట్టం ,ఉపాధి హామీ రక్షణ కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం రైతులు, కార్మికులు ,వ్యవసాయ కార్మికులు ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం భిక్షం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణ, సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మికసంఘాల నాయకులు నలపరాజు సైదులు, అద్దంకి నర్సింహ, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, తెలకలపల్లి శ్రీను, గోలి నర్సింహ, కట్ట అంజయ్య, పేర్లసంజీవ, పందులలింగయ్య, వడ్డే ధనమ్మ, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఆదివారం పోచంపల్లిమండలంలోని దేశముఖ్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వివిధ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షే మకార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా నిర్దేశిత గడువు లోగా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే నెంబర్‌లో రైతులకు సం బంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. అందించిన సర్వే నెంబర్ లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను అసైన్డ్ భూముల వివరాల నమోదు స్వయంగా చూసి పలు సూచనలు చేశారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదుచేయాలని సూ చించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ



కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు.. దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది అన్నారు. గ్రామ సభలో, వార్డులో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని కూడ పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరు గుతుందన్నారు. పేదవాని సొంత ఇంటి కల నిజం చేయడం కోసం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. గ్రామ సభల ద్వారా ఈ నాలుగు పథకాల ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూరేవిధంగా పారదర్శకంగా ఈ సర్వే చేపట్టినట్టు తెలిపారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్‌రెడ్డి, జిల్లా వ్యవ సాయాధికారి గోపాల్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో భాస్కర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన పరిపాలన అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

స్వచ్ఛమైన పరిపాలన అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ప్రజానాట్యమండలి శిక్షణాతరగతుల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోడీ పరిపాలన అంతుచిక్కని విధంగా తయారయింది అన్నారు రైతులకు ఇస్తానన్న వాగ్దానాలు మరచి రైతు వ్యతిరేక విధానాలు చేస్తుందన్నారు. రైతులు గత 50 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అరెస్టులు చేసి జైలుకు పంపియాలని చూస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండడానికి సహకరిస్తున్న చంద్రబాబు కుమారస్వామి ప్రభుత్వాలకు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయిస్తూ అధికారాన్ని కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ అమలు కాలేదు అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై గ్రామస్థాయిలో వారి ఆటపాటలతో ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. అందుకు కొండాపురంలో జరుగుతున్న ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న రోజులలో ఎర్రజెండా పార్టీని అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అందుకు ప్రజానాట్యమండలి కళాకారుల సహకారం ఎంతగానో ఉపయోగపడాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ పూర్వవైభవం తీసుకురావడానికి కార్యకర్తలు ఎక్కువ కృషి చేయాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మునగాల మండల సీపీఐ(ఎం) కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోదాడ మండల కార్యదర్శి మిట్టగనపుల ముత్యాలు చిలుకూరు మండల కార్యదర్శి నాగాటి



రాములు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బచ్చలకూరి రాంబాబు, వేల్పుల వెంకన్న, బచ్చలకూరి రాజ్యం, మొలుగూరి నాగరాజు, బేతవోల్ కార్యదర్శి పిల్లి వీరమల్లు, కొండాపురం మాజీ సర్పంచ్ బుడిగం రామారావు, మాజీ ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి, లింగ మల్లయ్య, కళాకారులు శ్రీకాంత్, మై బిల్లి గట్టు లింగయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1990-91 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని శుభం గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యనేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. 34 ఏండ్ల తర్వాత విద్యార్థులందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుపాక ఆంజనేయులు, పంతంగి రంగారావు, బాతరాజు అంజయ్య, ఉడుగు ఊషయ్యగౌడ్, ధనుంజయ, గిర్దావర్, పూర్వ విద్యార్థులు దొడ్డి రాములు, ముప్పిడి సైదులుగౌడ్, ఉష్కాగుల శ్రీను, వెంకటేశ్, కందగట్ల కృష్ణ, వరగంటి బాలరాజుగౌడ్, జక్కిడి కొండల్‌రెడ్డి, జెల్ల విష్ణు, మారుపాక సైదులు, పల్లె స్వామిగౌడ్, బుచ్చిరెడ్డి, వెల్తూరి జంగయ్య, పాశం రామరాజు, చెరుకుశ్రీను, సుర్కంటిజంగారెడ్డి, సుశీల, అమృత, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

కాలుష్య పరిశ్రమలకు మద్దతిచ్చే అధికారులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

తాగే నీటిని,పీల్చే గాలిని, భూమిని, పండే పంటలను కాలుష్యం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న రసాయన పరిశ్రమలకు, వారికి మద్దతు ఇస్తున్న అధి కారులకు వ్యతిరేకంగా బాధితులు, రైతులు,ఆయా గ్రామాల ప్రజలు ఐక్యంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని ప్రముఖ పర్యావరణ వేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. కాలుష్య పరిశ్రమలకు,వారికి మద్దతిస్తున్న అధికారులకు వ్యతిరేకంగా బాధిత రైతుల నాయకుడు చౌటుప్పల్ డివిజన్ లోని పోచంపల్లి మండలం అంతమ్మగూడెం గ్రామానికి చెందిన గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాధిత రైతులు, ప్రజలు నిరాహారదీక్ష చేశారు. ఈ నిరాహార దీక్షకు ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి తన సంపూర్ణ మద్దతును తెలుపుతూ మాట్లాడారు. చౌటుప్పల్ డివిజన్ లోని వివిధ గ్రామాలలో ఉన్న రసాయన పరిశ్రమలు విడుదల చేస్తున్న జల,వాయు,కాలుష్యం వల్ల భూగర్భ జలాలు,భూమి పూర్తిగా కలుషిత మైపోయి పంటలు పండక పోవడమే కాదు కాకుండా, రసాయన వ్యర్థాల వల్ల మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని, ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు



గురి అవుతున్నారన్నారు. పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు కూడా పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పరిశ్రమలకే పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. అం తమ్మగూడెం గ్రామంలో కంటిన్యూస్ ఆమ్బియెంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలని కోరారు. గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరాహార దీక్షలో రావుల శివరాజు, రావుల శశికిరణ్, వస్పరి లింగయ్యనరసింహ, రావుల పాండు, వస్పరి హరి స్వరూప్, గుమ్మి అనసూయ, వస్పరి రేణుక, పార్వతమ్మ శారదమ్మ, శశిరేఖ, అక్షితలు కూర్చోగా రైతులు మద్దతుగా పాల్గొన్నారు.

రాష్ట్రంలో తుగ్లక్ పాలనను కొనసాగిస్తున్న సీఎం

నవతెలంగాణ-మోత్కూర్



ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి,అని ఎన్నికల్లో అమలు కానీ, హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నాడని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తూ దౌర్భాగ్యమైన పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. 26 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్‌రెడ్డి, 6 మంత్రుల పదవులు ఖాళీగా ఉన్నాయని కనీసం ఆ, 6 మంత్రి పదవులను భర్తీ చేసుకునే పరిస్థిలో రేవంత్‌రెడ్డి, లేదని, ఓటుకు నోటు కేసు పెట్టారన్న కోపంతో కేటీఆర్‌పై ఫార్ములా ఈకార్ రేస్ పేరుతో కేసులు పెట్టి, ఇరికిం చాలని చూస్తు న్నాడని ఆరోపి ంచారు. నల్గొండలో ఈనెల 21న కేటీఆర్ హాజరయ్యే రైతు మహాధర్నాను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పొన్న బోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మదర్‌డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ టీపిరెడ్డి మేఘరెడ్డి, హేంద్రనాథ్, కొణతం యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసంఘాలకు మద్దతు ఇవ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



సీ పీ ఐ(ఎం)ప్ర జా సంఘాలకు మద్దతుగా ఉండి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు భాగంగారైతు భరోసా,రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు.ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు వృద్ధాప్య పింఛన్లు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం కూడా చేయాలని,ఏ గ్రామాల్లో ప్రభుత్వ భూమి బంజారా ఉన్నాయో గుర్తించి, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల కృష్ణ, పర్సనకోని రాములు, రావుల వెంకన్న, గోపాలు, చిట్టిమల్ల శేఖర్, వల్లపు యాదయ్య రావుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పద్మ బ్రాహ్మణులు వృత్తిలో మరింతగా రాణించాలి

- పద్మ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి

నవతెలంగాణ-రామన్నపేట

పద్మ బ్రాహ్మణులు తమ వృత్తిలో మరింతగా రాణించాలని పద్మ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి సూచించారు.ఆదివారం మండలకేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో పద్మ బ్రాహ్మణ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిధర్మాన్ని, కులధర్మాన్ని, మత ధర్మాన్ని రక్షించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు.పద్మశాలి కులస్తులు పద్మ బ్రాహ్మణుల చేతనే కార్యక్రమాలను నిర్వర్తించుకోవాలని కోరారు. మండలకేంద్రంలో నిర్మాణానికి ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు.సంఘం జిల్లా అధ్యక్షులు అవిరేణి కృష్ణశాస్త్రి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు కొంగరి నర్సింహాశాస్త్రి, కర్నాటి నరేందర్ పంతులు, చిట్యాల వెంకటేశం, ఐటిపాముల భీమయ్య, కేమ రామదాసు, రాపోలు అయోధ్య, దోర్నాల లింగస్వామి, బడుగు యాదగిరి, అప్పం రాములు, చెరుపల్లి భాస్కర్, రవ్వ పండు, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, కైరం కొండ నాగభూషణం, సంగిశెట్టి సుదర్శన్, జెల్ల వెంకటేష్, బొద్దుల నారాయణ, భోగ మహేష్, రాపోలు విఘ్నేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా పద్మ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటం

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి



ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండలంలోని జాజి రెడ్డి గూడెం గ్రామంలో బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న రైతు సమస్యలపై నల్గొండలో కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. బోనస్ పథకం పేరుకే పరిమితమైందని ఇంకా అమలుకు నోచుకోక రైతులకు ఎదురుచూపే మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి దావల వీరప్రసాద్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీ నరసయ్య యాదవ్, మొరిశెట్టి ఉపేందర్, బొద్దు రామలింగయ్య పో ట్లపాక సైదులు సోమిరెడ్డి శేఖర్ రెడ్డి వెంకన్న, కోటమర్తి మల్లయ్య పెద్ది శ్రీనివాస్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మండల అధ్యక్షులు పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారులు దీపక్, సంతోష్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలేరు, పోచన్నపేట, దేవరుప్పల ఉన్నత పాఠశాలల కాడెట్లకు పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్‌కి సంబంధించిన ఎన్సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలను నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్సీసీ క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని తెలియజేశారు. రెండు సంవత్సరాల శిక్షణ అనం తరం నిర్వహిస్తున్న ఈ పరీక్షకు సంబంధించి కాడెట్లను, వారి వివరాలను పరీక్షించారు. అనంతరం విద్యార్థులకు శారీరక, రాతపరీక్షలో పరీక్షలు నిర్వహించారు.ఈ సైనికవిభాగానికి సంబంధించిడ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్‌నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాతపరీక్ష నిర్వహించారు. శారీరక విభాగంలో 97 మంది విద్యార్థులకు వారి వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని పరీక్షించారు.46 మంది బాలికలు 51 మంది బాలురు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలు స్థానిక ఎన్సీసీ అధికారులు, ప్రైసైడింగ్ అధికారి దూడల వెంకటేష్, ఫస్ట్ ఆఫీసర్ బాలారెడ్డి,థర్డ్ ఆఫీసర్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్సీసీ బెటాలియన్, వరంగల్ అధికారులు, సీనియర్ కాడెట్లు అఖిల, వినిల్, శివకార్తీక్, వినయ్, మనోజ్, కిరణ్‌కుమార్, శ్రీశాంత్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

'నాడు జలకళ.. నేడు వెలవెల'

నవతెలంగాణ-తుంగతుర్తి



కేసీఆర్ పాలనలో నిండుకుండలా జలకళతో కళకళలాడిన రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నేడు పూర్తిగా అడుగంటి పోయాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఎండిన రుద్రమ్మ చెరువును పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు ఎండిన రుద్రమ్మ చెరువులో కాశితండ, జొన్నలగడ్డతండ కు చెందిన రైతులు బీఆర్ఎస్ కార్యకర్తలు నిలబడి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,వీరు నాయక్,గోపి నాయక్, జానీ, మీరాసాబ్, బడే సాబ్ తదితరులు పాల్గొన్నారు.

21న నల్లగొండలో బీఆర్ఎస్ మహాధర్నా

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ, ఈనెల 21న ఉదయం11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పథకాలు అమలు చేయాలనే డిమాండ్ చేస్తూ నిర్వహించే ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కార్య క్రమానికి జిల్లా మాజీ మంత్రి సూర్యపేట శాసన సభ్యులు జగదీశ్ రెడ్డి,మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, గోపగాని వెంకన్న, వెంకటేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

మెట్ట ప్రాంతాలకు సాగునీటి జలాల కోసం పోరాటం చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మెట్ట ప్రాంతాల కోసం సాగునీటి జలాల సాధన కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం వచ్చిందని మెట్టు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం ఎల్లగిరి రిక్కల నర్సిరెడ్డి వివాహ వేదిక ప్రాంగణంలో జల సాధన కోసం సాధించుకోవాల్సిన కర్తవ్యాలను ఆయన వివరించారు.వర్షాలు లేక అల్లాపురం పీపల్‌పహాడ్ దేవలమ్మ నాగారం తూప్రాన్ పేట దండు మల్కాపురం కైతాపురం కొయ్యలగూడెం ఎలగిరి ధర్మోజిగూడెం లక్కారం తంగడపల్లి దామెర చింతలగూడెం ముక్కోడొనిబావి ప్రాంతాలు వర్షాలు లేక ఎడారిగా మారే అవకాశం ఏర్పడిందన్నారు.ఈ



కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బురుగు కృష్ణారెడ్డి, నాయకులు తడక మోహన్, బొజ్జ బాలయ్య, గోపి, సుధాకర్, బూడిద జగన్మోహన్‌రెడ్డి, బూడిద దేవేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

అనసూర్య కుటుంబసభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-అడ్డగూడూరు



అడ్డగూడూర మండలం బొడ్డుగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ యంపల్ల రజిత నర్సిరెడ్డి మాతృమూర్తి యంపల్ల అ నసూర్య ఇటీవల మరణ ించడంతో తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ తిరుమలగిరి అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీరాముల అయోధ్య, చౌగోని సత్యంగౌడ్, మాజీ సర్పంచ్ పరమేష్‌గౌడ్, బొడ్డుగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు ఇమాన్యేల్, కిరణ్, రవి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను పొగ మంచు కమ్మేసింది

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు, ఆలేరు మండలంలోని, పలు గ్రామాలలో ఆదివారం పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కురిసింది తలుపు తియ్యనా ప్రభు, అంటూ స్వాతికిరణం చిత్రంలోని పాట, మంచు కురిసే వేళలో మల్లె విరిసే మనుషులు అభినందన చిత్రంలోని పాట గుర్తు చేసుకుంటూ స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పొగ మంచు కురిసిన కారణంగా, చలి తీవ్రత పెరిగింది.ఎండ వేడి వచ్చేవరకు ప్రజలు ఆరుబయటకు రావాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.సంక్రాంతి, కనుమ పండుగల అనంతరం వాతావరణంలో పెను మార్పులు వచ్చి పగటిపూట సమయం పెరుగుతుంది. రైతులు చేను పనుల్లో రాట్లు వేస్తూ ముగింపు పనులలో ఉన్నారు.

21న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 21న వలిగొండ మండలకేంద్రంలోని ఉదయ్‌శ్రీ ఫంక్షన్‌హాల్‌లో రామన్నపేట వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిటీ నూతన చైర్మెన్ బీమ్లానాయక్, వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి లతో పాటు డైరెక్టర్లు ప్రమాణం చేయనున్నారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివచ్చి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రజాసమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయమని టీడీపీ నల్లగొండ పార్లమెంటరీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుందని ,ఉమ్మడి నల్లగొండ జిల్లాకేంద్రంలో అత్యధికంగా కోదాడలో సభ్యత్వ నమోదు జరిగిందని తెలియజేశారు. ప్రతి టీడీపీ కార్యకర్త ప్రతి ఇంటిని సందర్శించి గ్రామంలో నిరుపేదలకు ఇండ్లు, రేషన్‌కార్డుల సౌకర్యం కల్పించాలని కోరారు.రానున్న ఫిబ్రవరి మాసంలో ప్రజాసమస్యలే ధ్యేయంగా టీడీపీ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు బెస్త, కూరెళ్ళ విజయ్‌కుమార్, తేలు అన్న రవి, దయాకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పన్నాల రాఘవరెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ కావడంతో ఆదివారం పెన్షర్ల యూనిట్ సభ్యులు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ ఇచ్చిన సలహాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు కందులసోమయ్య, వీరమల్ల రవీందర్, పోతుల వెంకట్‌నారాయణ తదితరులు ఉన్నారు.

బండారు భిక్షంకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బండారు భిక్షం కాలు సెప్టిక్ అయ్యి కుడికాలు తొలగించారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన్ను ఆస్పత్రిలో పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు చెరుకు సైదులు, యాపాల రాఘవరెడ్డి, ముప్పిడి నరసింహ, సతీష్, గిరి ఉన్నారు.

మంచినీటి పైపుకు లీకేజీ

- వృథాగా పోతున్న నీరు

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం సింగారం గ్రామంలో ఆరు నెలల కింద మంచినీటి పైపు పగిలి నీరు వృథాగా పోతున్నప్పటికీ అధికారి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆదివారం అందుకు సంబంధించిన ఫొటోలను కలెక్టర్‌కు, మీడియాకు పంపి చర్యలు తీసుకోవాలని కోరారు.పదవ వార్డులో బోనాల కనకయ్య ఇంటిముందు మంచినీటి పైపు పగిలిందని గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రోడ్లు బురదమయంతో పాటు వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

వృద్ధాశ్రమంలో అనాథలకు అన్నదానం

నవతెలంగాణ-మునగాల



మండల పరధిలోని ముకుందాపురం అనాథాశ్రమంలో ఆదివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, అరుణ దంపతులు కుమారుడు నాగి రెడ్డి సునీల్ కుమార్ జన్మదినం సందర్భం అనాథలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభు త్వ విశ్రాంత ఉద్యోగు ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతా రామయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధా న కార్యదర్శి బొల్లు రాంబాబు, సీనియర్ సిటి జన్స్ సంక్షేమ సంఘం కోదాడ డి విజన్ అధ్యక్షులు గడ్డం నర్సయ్య మండల శాఖ అధ్యక్షులు శాఖ మూడి అప్పారావు,ఆశ్రమ నిర్వా హకులు విజయమ్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మోటకొండూర్

మండలం లోని ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2008 -09 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 15 సం బీ పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు గత జ్ఞాపకాల ను గుర్తు చేసుకొని గురువులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పుష్పలత ,రమేష్, వెంకట్, రమేష్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ చైర్మెన్, వైస్‌చైర్మెన్లకు సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలోని ఎర్నేని బాబు నివాసంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా చైర్మెన్గా ఎన్నికైన వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన షేక్ బషీర్‌లకు ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిల ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు చైర్మెన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ షేక్ బషీర్‌లు మాట్లాడుతూ తమని సన్మానించిన మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్. కే జబ్బర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, కాంగ్రెస్ నాయకులు ఒంటి పులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, రావెళ్ళ కృష్ణారావు, నలజాల శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, మందలపు శేషు, నెమ్మాది దేవమని ప్రకాష్ బాబు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి రమా శ్రీనివాస్, కోళ్ల ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కర్రీ శివ సుబ్బారావు, ఖదీర్, కాజా, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, బాబు మాదిగ, కాజా గౌడ్, పాండు, భాస్కర్ పాల్గొని సన్మానించారు.



టంగుటూరులో ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆదివారం పద్మశాలి సంగం, గ్రామశాఖ అధ్యక్షులు, ఎలగందుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు.టంగుటూరు గ్రామప్రాంతాల ప్రజల సౌకర్యార్థం న్యూరో, జనరల్,స్కిన్,యురాలజిస్ట్,గైనకాలజిస్ట్, పిల్లలకు సంబంధించిన వైద్య బృందం పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందించినందుకు లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య వారికి మరియు పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మి నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



శంకర్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల ప్రాథమిక వ్యవసాయ శాఖ (పిఏసిఎస్) డైరెక్టర్ వజ్జ శంకర్ ఇటీవల అకాల మృతి చెందారు. ఈ మేరకు ఆదివారం పిఏసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ వారి నివాసానికి చేరుకొని చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, డైరెక్టర్ సత్తయ్య కిష్టు నాయక్, రంజా అవిలయ్య, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గర్దాసు యాదగిరి, జిల్లాల సుభద్ర ఇటీవల మృతి చెందడంతో ఆదివారం నిర్వహించిన దశదిన కర్మలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల లేసి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణినర్సింహ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, గంగుల వెంకటరాజా రెడ్డి , జినుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, జెల్లా వెంకటేష్, పెద్దగోని వెంకటేష్, పల్లపు రాములు, మందడి గోపాల్ రెడ్డి, ఎండి రేహన్, గోదాసు పృథ్వీరాజ్, రమేష్, బంధారపు వెంకటేష్, మల్లం మల్లయ్య, పబ్బు మల్లేష్, పబ్బు రమేష్, కేస కిరణ్, బంగారుగల్ల దాని, పూస అర్జున్, రుద్రాల విక్కి, పబ్బు మచ్చేందర్, కేస ప్రవీణ్, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మహాధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

నల్లగొండలో మంగళవారం జరిగే రైతు మహా ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుల పక్షాన నిలబడి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క కార్యకర్త , ప్రతి గ్రామం నుండి తరలొచ్చి ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలగొని వెంకటేష్‌గౌడ్ కోరారు.ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మెన్ గుదే బాలనర్సయ్య, మండల ప్రధానకార్యదర్శి కట్ట శ్రీకాంత్‌గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కదువ్వ ఉపేందర్ ముదిరాజ్ ,మాజీ సర్పంచ్ మేడబోయిన గణేష్, మాజీ ఎంపీటీసీ నర్సింహా, సీనియర్ నాయకులు బోనంకురా మల్లేష్, సత్యనారాయణ,శాంతాచారి, ప్రదీప్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఎకరంలోపు రైతులకు రైతు కూలీ భృతి చెల్లించాలి

నవతెలంగాణ-రాజపేట

భూమిలేని వారితో పాటు ఎకరంలోపు ఉన్న రైతులందరికీ వ్యవసాయ రైతు కూలీ భృతి 12 వేల రూపాయలను చెల్లించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి రామచంద్రారెడ్డి కోరారు. ఆదివారం రాజపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్టీలకతీతంగా ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్రాం రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, కురారం భాస్కర్, బుడిగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షులు చింతల రాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 2005-2006 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.



18 ఏండ్ల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, నాటి పాఠశాలలోని మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సుమతి, సంధ్యారాణి శ్రీనివాస్‌రెడ్డి, శారద, ఎంఏ.షరీఫ్, బాణాల శ్రీనివాస్‌చారి, జ్ఞాన కుమారిలను శాలువా కప్పి, మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మానస,వరలక్ష్మి, రమ్య , బీ.శోభా, సునంద, హేమలత, నవత, లలిత, శోభ, సరస్వతి, శ్యామల, మహేశ్వరి, స్వప్న, స్రవంతి, సఫియా సుల్తానా, భాగ్యలక్ష్మి, అరుణజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.